ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 138 | పేజీలు: 5 | వెల: రూ.3/- | శుక్రవారం 29 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలి



## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత రెడ్డి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతి ఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు.క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ సంస్కృతి ఉందని రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమ పిల్లలు ఐటీ రంగంలో ఉండాలని కోరుకుంటున్నారని అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. క్రీడా రంగం ప్రోత్సాహానికిగానూ గతంతో పోల్చితే 16 రెట్లు బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని సీఎం తెలిపారు. క్రీడా రంగం ప్రాధాన్యతను పెంచేందుకు

..మిగతా 2లో

# కామారెడ్డిలో వర్షబీభత్సం

- వరద బాధిత ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే
- సహాయకచర్యలు వేగవంతం చేయాలని ఆదేశం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- ఎల్లంపల్లి జలాశయంను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడితో కలిసి పరిశీలన
- అధికారులను అడిగి వరద పరిస్థితులను తెలుసుకున్న సీఎం



**హైదరాబాద్, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ముఖ్యమంత్రి స్వయంగా విహంగ వీక్షణం ద్వారా పరిస్థితిని సమీక్షించారు. ఏరియల్ సర్వే అనంతరం ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి, వరద ప్రవాహాన్ని పరిశీలించారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. బుధవారం వరకు తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం ఈరోజు ఉదయం నుంచి వేగంగా పెరుగుతోంది. ఉదయం 10 గంటలకు గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటి వల్ల ఇంకా నీటిమట్టం పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. చర్ల మండలంలోని తాలిపేరు జలాశయంలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ పనికిరాకుండా

..మిగతా 2లో



## చైనా పర్యటనకు ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం)**

భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకోనుంది. సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో 2020లో జరిగిన ఘర్షణల అనంతరం, ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొంటారు. ఈ కీలక భేటీ ఆదివారం జరగనుంది.జపాన్ లో తన రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ నేరుగా చైనాకు వెళ్లనున్నారు. అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ సదస్సుకు హాజరవుతున్నారు. గత నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించుతూ, పెట్రోలింగ్ నిర్వహించడంపై ఇరు దేశాలు ఇటీవలే ఒక ఒప్పందానికి వచ్చిన విషయం తెలిసిందే. ఈ సానుకూల వాతావరణంలో ఈ పర్యటన జరగనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతేడాది రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమయ్యారు.ఈ నెల 19న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయి, ఎస్సీఓ సదస్సుకు రావాల్సిందిగా జిన్‌పింగ్ పంపిన ఆహ్వాన పత్రాన్ని స్వయంగా

..మిగతా 2లో

### ఎప్పుడు విమర్శలు చేసుకునే నేతలు

# ఆప్యాయంగా పలకరింపు



**-ఎగువ మానేరు ముంపు ప్రాంతాలను పరిశీలించిన నేతలు**

**వేములవాడ ఆగస్టు 28 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర రాజకీయాల్లో ఒకరిపై ఒకరు విమర్శలు, ఆరోపణలు చేసుకొని కేంద్ర మంత్రి బండి సంజయ్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒకరికి ఒకరు ఎదురుపడ్డారు. ఎప్పుడు విమర్శలు చేసుకునే నేతలు ఆప్యాయంగా పలకరించుకున్నారు. విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. ఎగువ మానేరు వద్ద చిక్కకపోయినా రైతులను హెలికాప్టర్ సహాయంతో ఆర్మీ అధికారులు గురువారం రిస్కు చేసి గమ్యం చేర్చారు.



### సికింద్రాబాద్-తిరుపతి

# వందేభారత్

**20కి పెరగనున్న కోచ్‌ల సంఖ్య**

**హైదరాబాద్, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం)**

వందేభారత్‌కు లభిస్తున్న ఆదరణ నేపథ్యంలో రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా ఏడు మార్గాల్లో నడిచే వందేభారత్ రైళ్ల కోచ్‌ల సంఖ్యను పెంచాలని నిర్ణయించింది. దీంతో కోచ్‌ల సంఖ్య 20కి పెరగనుంది. సికింద్రాబాద్-తిరుపతి సహా మంగళూరు సెంట్రల్- తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి మార్గాల్లో ప్రస్తుతం 16 కోచ్‌ల వందేభారత్ నడుస్తుండగా.. దీనిని 20 కోచ్‌లకు పెంచనున్నారు. మిగతా నాలుగు మార్గాల్లో ఎనిమిది కోచ్‌ల రైళ్లు నడుస్తుండగా.. వాటి స్థానంలో 16 కోచ్‌లు అందుబాటు-లోకి రానున్నాయి. ఈ ఏడు మార్గాల్లో కోచ్‌ల అప్‌గ్రేడ్‌తోపాటు-

..మిగతా 2లో



## ట్రంప్ సుంకాలపై భారత్ కౌంటర్ వ్యూహం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం)**

అమెరికాకు భారత్ ఎగుమతి చేసే వస్తు,సేవలపై 50 శాతం సుంకం బుధవారం ఉదయం నుంచే అమల్లోకి వచ్చింది. దీనివల్ల భారత్‌కు చెందిన దాదాపు రూ.4 లక్షల కోట్లు (48.2 బిలియన్ డాలర్లు) విలువైన ఎగుమతులు ప్రభావితం కానున్నాయి. ఈ పరిణామం ప్రభావిత రంగాల్లో పెద్దసంఖ్యలో పనిచేస్తున్న కార్మికుల ఉపాధిని ప్రశ్నార్థకంగా మార్చే ముప్పు ఉంది. సుంకాల ఎఫెక్ట్‌తో అమెరికాకు భారత్ ఎగుమతులు తగ్గనున్నాయి. ఈనేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ లోటును మరోచోటు నుంచి పూడ్చుకునేందుకు, కొత్త ఎగుమతి మార్కెట్లను భారత్ సీరియస్‌గా వెతుకుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విసిరిన సుంకాల సవాల్‌ను ఎదుర్కొనేందుకు మోదీ సర్కారు సిద్ధం చేసిన ప్లాన్ ఏమిటి? దేశ ఎగుమతులు పడిపోకుండా చూడాలనే సంకల్పంతో, ఏయే దేశాలతో భారత్ సంప్రదింపులు జరుపుతోంది? ఈసారి దీపావళి సందర్భంగా భారత ప్రభుత్వం చేయబోతున్న సంచలన ప్రకటన ఏమిటి? ఇప్పుడు తెలుసుకుందాం.

### రాబోయే 72 గంటల్లో కీలక సమావేశాలు

భారతదేశం అమెరికాకు 2025 ఆర్థిక సంవత్సరంలో 86.5 బిలియన్ డాలర్లు విలువైన వస్తు, సేవలను ఎగుమతి చేసింది. వీటిలో మూడింట

..మిగతా 2లో

# కామారెడ్డిలో వర్షబీభత్సం



**మొదటి పేజీ తరువాయి...**

పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌లతో కలిసి ఆయన ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టే మనకు ప్రాణవాయివు అని, గోదావరి జలాల విషయంలో ఇది చాలా కీలకమన్నారు. చాలా వ్యూహాత్మక ప్రాంతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించారని వివరించారు. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుల మధ్య చాలా తేడా ఉందన్న రేవంత్ రెడ్డి ఇంజినీరింగ్ నిపుణులు సూచించిన చోటనే ఎల్లంపల్లిని నిర్మించారని, నిపుణులు కట్టిన ప్రాజెక్టు కనుకే దశాబ్దాల పాటు నిలబడిందన్నారు. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ సూచనలతో ముందుకు వెళ్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. అనంతరం మెదక్ జిల్లా పర్యటించిన సీఎం అక్కడి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

### వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ ఏరియల్ సర్వే

ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం : మేడిగడ్డ పనికిరాకుండా పోయిందని, రిపేరు చేయకుండా అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మేడారం, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారని చెప్పారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి అని, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలన్నారు. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉందని ఆయన వివరించారు. ఏదైనా ప్రమాదం జరిగితే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయని అన్నారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం పలు సూచనలు చేశారు. మూడు బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోతలు క్షేమం కాదని ఎన్డీఎస్ఏ(నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ)చెప్పుందన్నారు. నీరు నిల్వచేశాక మొత్తం కూలిపోతే గ్రామాలు కొట్టుకుపోతాయని రేవంత్ వెల్లడించారు.

### కూలిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉంది : సీఎం రేవంత్ రెడ్డి

వరద పరిస్థితులపై అధికారులతో సీఎం సమీక్ష : ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అక్కడి నుంచి మెదక్ జిల్లా పర్యటనకు వెళ్లారు. వరద పరిస్థితులపై మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సుమారు 45 నిమిషాలపాటు జరిగిన ఈ మీటింగ్‌లో పలు అంశాలకు సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వరద ముప్పు ఇంకా పోలేదని అప్రమత్తంగా ఉండాల్సిందేనని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలను చేపట్టాలని ఆదేశించారు. పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. రోడ్లు తెగిన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మ తులు చేసి రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌తో పాటు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### సీఎంకు ఎంపీ రఘునందన్ విజ్ఞప్తి :

మెదక్ పట్టణం పిల్లికొట్టాల్‌లో నీట మునిగిన సబ్ స్టేషన్‌కు బదులు మరో కొత్త సబ్ స్టేషన్ మంజూరు చేయాలని ఎంపీ రఘునందన్‌రావు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మెదక్ నుంచి కామారెడ్డి వెళ్లే రహదారిని నాలుగు లేన్లుగా మార్చాలని, నిన్న నీటమునిగిన రామాయంపేట హాస్టల్ భవనాన్ని మరో చోట నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూనే విపత్తు నిధులను కేంద్రం నుంచి తేవాలని రఘునందన్‌రావును కోరారు.

## క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలి

**మొదటి పేజీ తరువాయి...**

యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడంతో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. క్రీడా రంగం అభివృద్ధికి నిధులు, నిపుణులు, నిర్వహణ అవసరమైనందునే బోర్డులో ప్రముఖ కార్పొరేట్లు, క్రీడాకారులు, క్రీడా నిర్వాహకులకు చోటు కల్పించామని సీఎం తెలిపారు. ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందించాలనొ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో పాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. హర్యానాలో కుస్తీతో ప్రతి క్రీడకు పల్లెల్లో చోటు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రముఖ షూటర్ అభినవ్ బింద్రా మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు. ధాని ఫౌండేషన్ వీతా ధానీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలనొ వ్యాయామ అక్షరాస్యత (ఫ్రస్త్రఎంఅమ్మిశ్రీ శ్రీఊవతీఘఎ)పై అవగాహన పెంపొందించాల్సి ఉందన్నారొబ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి క్రీడా పోటీలు దశలవారీగా ఉండాలని.. అప్పుడు మెరుగైన క్రీడాకారుల ఎంపిక సాధ్యమవుతుందన్నారు. హబ్ కో ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టు కోర్సులను క్రీడా యూనివర్సిటీలో ప్రారంభించాలని కోరారు. అలాగే స్పోర్ట్స్ సామగ్రిపై పన్నుల భారం భారీగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉన్న క్రీడా పోటీల విధానాన్ని మార్చుతూ గ్రామ, మండల, శాసనసభ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. శాసనసభ నియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్ల మధ్య పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించి అంతిమంగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి జట్లను ఎంపిక చేస్తామన్నారు.. క్రీడా సామగ్రిపై ఉన్న పన్నుల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని. తమ స్థాయిలో అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు.యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ఫిజియోథెరపీ, ఇతర క్రీడా సంబంధిత కోర్సులు ప్రవేశపెడతామని బోర్డు సభ్యులకు తెలియజేశారు. స్టేడియాలు పెద్ద సంఖ్యలో ఉన్నా తగిన సంఖ్యలో కోచ్‌లు లేరని, ఉన్న కోచ్‌లకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు తగినట్లు శిక్షణ ఇప్పించాల్సి ఉందన్నారు. రానున్న మూడేళ్లలో మనం సాధించాల్సిన లక్ష్యాలపై బోర్డు తగిన కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. సమావేశంలో క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోని బాల దేవి తదితరులు పాల్గొన్నారు



## యూరియా కోసం తప్పని తిప్పలు

**వానలో కూడా క్యూలైన్ లో బారులు**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28(ప్రభాత ఉదయం)యూరియా కోసం నిద్రాహారాలు మాని అన్నదాతలు ఆగమాగమవుతున్నారు. తెల్లారితే బుక్కెడంత తిని.. సద్దికట్టుకుని పొలంబాట పట్టే రైతన్న.. తిండి, నిద్ర మానుకుని సొసైటీ ఆఫీసుల వద్ద యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తున్నది. నాట్లేసి నెలదాటినా యూరియా బస్తాల కోసం ఎదురుచూస్తున్నారు. సరిపడా స్టాక్ లేదని అధికారులు చేతులెత్తేయడంతో పంటపై రంది పెట్టుకున్నరు. అదను దాటితే పొలం ఆగమైతదని ఆందోళన చెందుతున్నారు . జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం పెరిగింది. దీంతో గురువారం గద్వాల పీఏసీఎస్ తో పాటు గట్టు, అయిజ, ధరూర్, తదితర మండల కేంద్రాలలో ఉన్న సొసైటీల వద్ద అన్నదాతలు యూరియా బస్తాల కోసం బారులు తీరారు. పరిమితంగానే యూరియా ఇవ్వడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలసిన ఎరువులు అందించడంలో అధికారులు విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. కొన్ని చోట్ల దుకాణదారులు యూరియాతో పాటు తెగుళ్ల నివారణ మందులు అంటగడుతున్నారని రైతులు వాపోతున్నారు.

## ట్రంప్ సుంకాలపై భారత్ కౌంటర్ వ్యూహం

**మొదటి పేజీ తరువాయి...**

రెండు వంతుల వస్తు,సేవలపై 50 శాతం అదనపు సుంకాన్ని అమెరికా అమల్లోకి తెచ్చింది. దీంతో భారత్ కొత్తదారులు వెతుక్కుంటోంది. కొత్త మార్కెట్లను అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా భారత వాణిజ్య శాఖ రాబోయే 72 గంటల్లో పరిశ్రమ వర్గాల ప్రతినిధులు, వాణిజ్య వర్గాల ప్రతినిధులు, ఇతర దేశాల ప్రతినిధులతో కీలకమైన సమావేశాలను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అమెరికా సుంకాల ప్రభావంతో ఎగుమతులు తగ్గిపోనున్న రంగాల్లో కార్మికులు పెద్దసంఖ్యలో పనిచేస్తున్నారు. వస్త్రాలు, దుస్తులను తయారు చేసే రంగం కూడా ఈ జాబితాలో ఉంది. 2025 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు భారత్ దాదాపు 37 బిలియన్ డాలర్ల విలువైన వస్త్రాలు, దుస్తులను ఎగుమతి చేసింది. ఒకవేళ ఈ రంగాల్లోని పరిశ్రమలకు అకస్మాత్తుగా విదేశీ ఆర్డర్లు తగ్గిపోతే, ఎంతోమందికి ఉపాధి దూరమవుతుంది. ఈ విపత్కర పరిస్థితి తలెత్తొద్దనే ఉద్దేశంతో, ఆయా రంగాల పరిశ్రమల కోసం కొత్త ఎగుమతి మార్కెట్లను సృష్టించేందుకు మోదీ సర్కారు ముమ్మర కసరత్తు చేస్తోంది.

### ఆ 40 దేశాలు భారత్‌కు చాలా ముఖ్యం

భారత్ ప్రపంచవ్యాప్తంగా 200కుపైగా దేశాలకు వివిధ వస్తు, సేవలను ఎగుమతి చేస్తుంటుంది. అయితే వీటిలో 40 దేశాలు చాలా కీలకమైనవి. ఎందుకంటే ఈ నలభై దేశాలు భారత్ నుంచి ఏటా 590 బిలియన్ డాలర్ల విలువైన వస్త్రాలు, దుస్తులను దిగుమతి చేసుకుంటాయి. అమెరికా సుంకాల బాదుడుతో తగ్గిపోనున్న ఎగుమతులను కవర్ చేసుకునేందుకు ఈ దేశాల సహకారాన్ని పొందాలని భారత్ భావిస్తోంది. అధిక నాణ్యత, స్థిరమైన, వినూత్నమైన ఉత్పత్తుల నమ్మకమైన సరఫరాదారుగా భారత్‌ను చూపించి ఆయా దేశాల్లో అన్ని రకాల వస్తు,సేవలకు ఎగుమతి మార్కెట్లను తెరుచుకోవాలనే ప్రణాళికతో కేంద్ర సర్కారు ముందుకు సాగుతోంది. ఈ 40 దేశాల్లో బ్రిటన్, జపాన్, ఐరోపా దేశాలు, ఆస్ట్రేలియా ఉన్నాయి.

### ఔషధ ఉత్పత్తులు, క్రియాశీల ఔషధ పదార్థాలకు లైన్ క్లియర్

భారత్‌కు చెందిన దాదాపు 30.2 శాతం వస్తు, సేవలను 50 శాతం సుంకాల కేటగిరీలోకి అమెరికా ఇంకా చేర్చలేదు. వీటి విలువ దాదాపు 27.6 బిలియన్ డాలర్లు. ఇవి అదనపు సుంకాల బాదుడు లేకుండానే అమెరికాకు చేరుతాయి. అమెరికా సుంకాల మినహాయింపు కేటగిరిలోని వస్తువుల్లో కీలకమైన ఔషధ ఉత్పత్తులు, క్రియాశీల ఔషధ పదార్థాల వాటా 56 శాతం దాకా ఉంది. అంటే వీటిని అమెరికాకు ఎగుమతి చేయడాన్ని భారత్ కంటిన్యూ చేయొచ్చు.

### ఏపీ రొయ్యల రైతులకు కొత్త మార్కెట్లు దొరికేనా?

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వాకల్చర్ పెద్దఎత్తున జరుగుతోంది. ఎంతోమంది రైతులు రొయ్యల పెంపకం చేస్తున్నారు. వాటిని అమెరికాకు ఎగుమతి చేస్తున్నారు. భారత్ 2025 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు 2.4 బిలియన్ డాలర్ల విలువైన రొయ్యలను ఎగుమతి చేసింది. భారతదేశం మొత్తం రొయ్యల ఎగుమతుల్లో అమెరికా వాటా 32.4 శాతం దాకా ఉంది. భారత రొయ్యలపై అమెరికా విధించే సుంకాలు ఇప్పుడు ఏకంగా 60 శాతానికి చేరాయి. అంటే అక్కడికి ఇప్పుడు మనం రొయ్యలను సప్లై చేయలేని పరిస్థితి ఉంది. ఈనేపథ్యంలో చైనా, యూరోపియన్ యూనియన్ (ముఖ్యంగా స్పెయిన్) , జపాన్‌లకు రొయ్యలను సప్లై చేసే దిశగా భారత్ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ఈ దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతోంది. కేంద్ర సర్కారు చర్చలు సఫలమైతే, భారత్ నుంచి రొయ్యల ఎగుమతికి కొత్త మార్కెట్లు తెరుచుకుంటాయి.

### లెదర్ పరిశ్రమకు పెను ముప్పు

భారత్ నుంచి అమెరికాకు పెద్ద సంఖ్యలో లెదర్ ఉత్పత్తులు, తోలు బూట్లు, తోలు చెప్పులు ఎగుమతి అయ్యేవి. ట్రంప్ సుంకాల బాదుడుతో ఇప్పుడు అక్కడికి ఎగుమతులను కంటిన్యూ చేసే పరిస్థితి లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో భారత్ ఆశలన్నీ బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి పలుదేశాలపైనే ఉన్నాయి. ఆయా దేశాల్లోని లెదర్ ఉత్పత్తుల విక్రయ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వాలని భారత్ భావిస్తోంది. ఇందుకోసం ఆ దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతోంది. ఒకవేళ సకాలంలో కొత్త మార్కెట్లు తెరుచుకోకుంటే, భారత లెదర్ పరిశ్రమ తీవ్రంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి.

### రత్నాలు, ఆభరణాల పరిశ్రమల్లో లక్షలాది మందికి ఉపాధి

భారత్ నుంచి అమెరికాకు ఏటా భారీగా రత్నాలు, ఆభరణాలు ఎగుమతి అయ్యేవి. వీటిపై కేవలం 3 శాతం మేర ఉన్న సుంకాలు, ఇప్పుడు 52.1 శాతానికి పెరిగాయి. దీంతో భారత్‌లోని రత్నాలు, ఆభరణాల తయారీ పరిశ్రమలు పెనుసవాల్‌ను ఎదుర్కొంటున్నాయి. వీటి కోసం హాంకాంగ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) , బెల్జియం వంటి దేశాల మార్కెట్లను తెరవాలని భారత సర్కారు భావిస్తోంది



## కాంగ్రెస్‌లో ఉంటే సాధించేది ఏమి లేదు

**బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి**

**నమ్ముకున్న కార్యకర్తల కోసం మళ్లీ బీఆర్ఎస్ లోకి**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీలో ఉంటే సాధించేది ఏమి లేదని కనీసం కార్యకర్తలను కూడా పట్టించుకున్న పాపాన కాంగ్రెస్ అధిష్ఠానం లేదని గద్వాల మాజీ మున్సిపల్ ఛైర్మన్ బీఎస్ కేశవ్ ఆరోపించారు. గురువారం గద్వాలలోని ఓ ఫంక్షన్ హాల్ లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ లు, నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, పనితీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీని వీడి బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్ సమక్షంలో వచ్చేనెల 6న బీఅర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం పాటుపడటంలేదని, స్వార్థ పూరిత రాజకీయాలు పెరిగిపోయాయని మండిపడారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న తాము అనివార్యకారణాల వల్ల మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో పార్టీలో చేరినప్పటికి, ప్రభుత్వపెద్దలు తగిన ప్రాధాన్యత ఇవ్వక పోవడంతో కార్యకర్తలు మనోభావాలు దెబ్బతింటున్నాయన్నా ఉద్దేశంతో బీఆర్ఎస్ లోకి చేరడానికి సిద్దమైనట్లు వెల్లడించారు. గత నెలలో గద్వాలలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా మెజార్టీ కార్యకర్తలు ఈ పార్టీలో ఉంటే పట్టించుకోవడం లేదని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్నికి కార్యకర్తలు ఏమైతనేం...కండువాలు కప్పుకోని ప్రజాప్రతినిధుల వైపు మొగ్గు చూపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కార్యకర్తలకు దక్కడం లేదన్నారు. గద్వాల నియోజకవర్గంలో నిజమైన కార్యకర్తలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని, కార్యకర్తల మనోభావాలకు గౌరవం ఇవ్వక కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిందని అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ అంటూ బీసీల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందని ఆయన తెలిపారు. గద్వాల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన బీసీ నేత అయిన సరితా తిరుపతయ్యకు ఎందుకు కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో కార్యకర్తలు కంటిరెప్పకా కాపాడుకుందని, ఆత్మగౌరవంగా బతకడానికి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.వచ్చే నెల 6 న లేదా పదవ తేదీన బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పెద్ద ఎత్తున తమ అనుచరులతో కలిసి బిఆర్ఎస్ లోకి పార్టీ కండువా కప్పుకోనున్నట్లు మాజీ ఛైర్మన్ కేశవ్ పేర్కొన్నారు. నన్ను నమ్ముకున్న నాయకులు కార్యకర్తల కోసం పార్టీ మారుతున్నట్లు తెలిపారు.సాధించుకున్న తెలంగాణను సగర్వంగా నిలబెట్టుకొని, ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని దేశానికి ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన ఘనత బీఅర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్

**మొదటి పేజీ తరువాయి...**

మరిన్ని 20 కోచ్‌ల వందేభారత్ రైళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు. కొత్తగా వచ్చే 16, 8 కోచ్‌ల రైళ్లను కొత్త మార్గాల్లో ఉపయోగిస్తామన్నారు. సికింద్రాబాద్-తిరుపతి, మంగళూరు సెంట్రల్-తిరువనంతపురం, చెన్నై ఎగ్మోర్-తిరునల్వేలి, మదురై-బెంగళూరు కంటోన్మెంట్, దేవ్‌గఢ్-వారణాసి, హవ్‌డా-రౌర్కెలా, ఇందౌర్-నాగ్‌పుర్ మధ్య నడిచే వందేభారత్ రైళ్లలో ఎక్కువ కోచ్‌లు అందుబాటు-లో ఉండనున్నాయి.ప్రస్తుతం మూడు మార్గాల్లో 16 కోచ్‌లు, నాలుగు రూట్‌లలో ఎనిమిది కోచ్‌ల వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. 16 కోచ్‌ల రైలును 20 కోచ్‌లతో, ఎనిమిది కోచ్‌ల రైళ్ల స్థానంలో 16 కోచ్‌లకు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు- రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రజా సంబంధాలు) దిలీప్ కుమార్ వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో (జులై 31, 2025 నాటికి) వందేభారత్ రైళ్ల రద్దీ సమాచారాన్ని పరిగణనలోకి తీసుకొని వీటిని అందుబాటు-లో ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

## చైనా పర్యటనకు ప్రధాని మోదీ



**మొదటి పేజీ తరువాయి...**

అందజేశారు. ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ స్పందిస్తూ, "గతేడాది కజాన్‌లో అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల ప్రయోజనాలకు, సున్నితత్వాలకు పరస్పరం గౌరవం ఇచ్చుకుంటూ సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయి. టియాంజిన్‌లో జరగబోయే సమావేశం కోసం ఎదురుచూస్తున్నాను" అని 'ఎక్స్' (ట్విట్టర్) లో పోస్ట్ చేశారు.ప్రధాని మోదీ పర్యటన ఇరు దేశాల సంబంధాల మెరుగుదలకు, అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని భారత్‌లో చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఈ నెల 21న ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఈ పర్యటనను విజయవంతం చేయడానికి ఇరు దేశాల బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతను కాపాడటం అత్యంత ముఖ్యమని, సరిహద్దు సమస్యకు న్యాయబద్ధమైన, పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు పీఎంఓ ఒక ప్రకటనలో పేర్కొంది.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని దర్శించుకున్న భక్తులు. చిత్రంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పి రవీందర్



బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లో సుంకర రామ్మోహన్ ఇంటి ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుని దర్శించుకున్న బంధువులు



బుద్వేల్ శ్రీ కుసుమ హర నాథ బాబా మందిరం ఆవరణలో ఏర్పాటు చేసిన గణపయ్య ను దర్శించుకున్న కమిటీ సభ్యులు



రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ ఆవరణ లో ప్రతిష్టించిన బొజ్జ గణపయ్య ను దర్శించుకున్న ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం బలరాం, తదితరులు

బుద్వేల్, ఆగస్టు 28(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో బుధ, గురు వారాలలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా వినాయక మండపాలను ఏర్పాటు చేసి గణనాదులను ప్రతిష్టించారు. రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ పర్యవేక్షణలో అడిషనల్ డీసీపీ కె శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్, మైలార్ దేవుపల్లి, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ లు లు క్యాస్ట్రో, నరేందర్, నాగేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో మండపాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా బస్తీలలో జరిగిన వినాయక చవితి వేడుకలలో రాజేంద్రనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు వై.శ్రీధర్, ఎన్ మల్లారెడ్డి, ఎం.రామేశ్వర్ రావు , సామ ఇంద్రపాలల్ రెడ్డి, పి.మల్లేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ వరి పరిశోధనా సంస్థ లో ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం బలరాం లు పాల్గొన్నారు.



బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ గణేష్ మండపం వద్ద...



మార్కండేయ నగర్ లో....



హైదర్ గూడ ప్రణవ భక్త సమాజం గణనాధుని దర్శించుకున్న పోలీస్ అధికారులు



హైదర్ గూడ బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ లో.....



విద్యుత్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్న సీ పీ ఎం నాయకులు

## విద్యుత్ భారాలను ప్రభుత్వం తగ్గించాలి

బుద్వేల్, ఆగస్టు 28(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ చౌరస్తాలో గురువారం విద్యుత్ పోరాట అమర వీరులకు సీపీఎం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల వేలాది మంది మీటర్ రీడర్లకు ఉపాధి లేకుండ పోతుందన్నారు. వాటిని ఏర్పాటు చేయకుం డ యువతకు ఉపాధి అవకాశాలు ఉండే విదంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బచ్చల కూర స్వామి. ప్రవీణ్, సచిన్, దత్తు, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, బీ టెక్ ఫుడ్ సైన్స్ కోర్సుల్లో నాన్ ఫార్మర్ కోటాలో మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 29న స్పాట్ కౌన్సిలింగ్

బుద్వేల్, ఆగస్టు 28(ప్రభాత ఉదయం) తెలంగాణ ఎపిసెట్ 2025 కన్వీనర్ కోటాలో ఎంపీసీ స్ట్రీమ్ లోని బీటెక్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సుల్లో నాన్ ఫార్మర్ కోటాలో మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 29వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. ఆ స్పాట్ కౌన్సిలింగ్ కు సంబంధించి పూర్తి వివరాల కోసం అభ్యర్థులు విశ్వవిద్యాలయం వెబ్సైట్ గిగిగి జఖీఆ ఉఈ ఫ్లూ ని సందర్శించవచ్చని రిజిస్ట్రార్ తెలిపారు.




శివరాంపల్లిలోని విద్యుత్ కార్యాలయంలో నెలకొల్పిన గణనాథుడికి పూజలు చేస్తున్న సిబ్బంది

## శివరాంపల్లిలోని విద్యుత్ కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

రాజేంద్రనగర్, ఆగస్టు 28(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ కార్యాలయంలో సిబ్బంది నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరుడి పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామివారికి ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుతున్నారు. ఈ పూజా కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ రెడ్డి, సందీప్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, శంకర్, రాజేష్ రెడ్డి, హరే కృష్ణ లు పాల్గొన్నారు.

## జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి మృతి పట్ల వారి కుటుంబ సభ్యుల పరామర్శించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలోని తిరుమలాపూర్ గ్రామంలో వారి స్వగృహంలో జైపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను కలిసి తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ సెక్రటరీ గజ్జి భాస్కర్ తదితరులు పరామర్శించారు. అనంతరం రామచంద్ర రెడ్డి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని, శాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు.

## ఇ శ్రమ్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి:

### గద్వాల అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28(ప్రభాత ఉదయం)ఇ శ్రమ్ కార్డును సద్వినియోగం చేసుకోవాలిఅసంఘటిత రంగంలో పనిచేస్తున్న ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఇ-శ్రమ్ పోర్టల్‌ను ప్రారంభించిందని, అసంఘటిత కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గద్వాల అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం గద్వాల భీమ్ నగర్ లో ఇ అశ్రమ్ కార్డు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే, వారికి రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందన్నారు వాస్తవానికి, రిజిస్టర్డ్ కార్మికుడు ప్రమాదానికి గురైతే, మరణం లేదా అంగవైకల్యం సంభవించినట్లయితే, అతనికి రూ.2 లక్షలు బీమా సంస్థ చెల్లిస్తుందని,ఇది కాకుండా, కార్మికుడు పాక్షికంగా అంగవైకల్యం పొందితే, అప్పుడు అతనికి ఈ పథకం కింద లక్ష రూపాయలు లభిస్తుందన్నారు. అనంతరం పలువురికి ఇ శ్రమ్ కార్డులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాష, అంజి, ప్రతాప్ పాల్గొన్నారు.



## వార్డుల వారీగా ఓటర్ల డ్రాఫ్ట్ జాబితా విడుదల

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28(ప్రభాత ఉదయం) రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గురువారం కేటిదొడ్డి మండలం ఉమిత్యాల తండా గ్రామంలో పంచాయతీ సెక్రటరీ సురేష్ వార్డుల వారీగా ఓటర్ల డ్రాఫ్ట్ జాబితాలను ప్రదర్శించారు. ఈ నెల 28 నుంచి 30 వరకు వార్డుల వారీగా ప్రకటించిన ఓటర్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తామని పంచాయతీ సెక్రటరీ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, ప్రభుత్వ స్కూల్ టీచర్ వినోద్, గ్రామస్తులు రాముల నాయక్, పుష్పరాజ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నాటి వామపక్ష పార్టీల పోరాట ఫలితమే నేటి ఉచిత విద్యుత్

### కేంద్ర ప్రభుత్వం ఆధాని స్మార్ట్ విద్యుత్ మీటర్ల పేరుతో సామాన్యులను నడ్డివిరుస్తుంది

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం) 23 సంవత్సరాల క్రితం వామపక్ష పార్టీలు చేసిన పోరాట ఫలితమే నేడు ప్రజలను అనుభవిస్తున్న ఉచిత విద్యుత్ అని సిపిఐ,సీపీఎం,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, బి. ఆంజనేయులు, జమ్మిచేడు కార్తీక్ అన్నారు.విద్యుత్ పోరాటం జరిగి 23 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా,జిల్లా కేంద్రంలో నాటి విద్యుత్ పోరాట అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పెట్టుబడి,శ్రామికుల కష్టార్జితంతో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించారని అటువంటిది,నాటి ప్రభుత్వము ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి నిరంకుశంగా విద్యుత్ ను ప్రైవేటీకరించే ప్రయత్నాలు చేసిందని అన్నారు.ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం ఫలితంగా నాటి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 15% విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఒప్పందాలు చేసుకున్నదని, ఆ ఒప్పందానికి జరిగిన వ్యతిరేక పోరాటమే ఈ విద్యుత్ ఉద్యమమని అన్నారు.నాడు 9 కమ్యూనిస్టు పార్టీలు చలో అసెంబ్లీ కార్యక్రమానికి




పిలుపునివ్వగా,బాషీర్బాగ్ వద్ద ప్రభుత్వం అన్యాయంగ కాల్పులు జరిపిందని ఈ కాల్పుల్లో రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి అమరులయ్యారని తెలిపారు.నాటి అమరుల త్యాగం వల్లే వ్యవసాయ రంగంపై జయతీ గోష్ కమిటీ ఏర్పాటు అయ్యిందని గుర్తు చేశారు. నాటి పోరాటం వల్లనే విద్యుత్ చార్జీల పెంపును ఉ పసంహరించుకున్నారని గుర్తు చేశారు.నాడు విద్యుత్ రాష్ట్రాల ఆధీనంలో ఉండేదని,కానీ నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ను తన ఆధీనంలోకి తీసుకొని అంబానీ ఆదానీ కంపెనీలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అందులో భాగంగానే వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి మోటార్లకు (స్మాట్ ఆధాని)మీటర్లు బిగించాలని రాష్టాలకు ఆదేశాలు జారీ చేసిందని,తన ఆదేశాలు పాటించని రాష్ట్రాలకు రుణాలు ఇవ్వడం లేదని విమర్శించారు.విద్యుత్ స్మార్ట్ మీటర్ల తోబీజేపీ కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డివిరుస్తున్నారని, విద్యుత్ మానవుడి జీవితంలో కీలకమైనటువంటిదని విద్యుత్ ను ప్రైవేటీకరిస్తే పెట్రోల్,డీజిల్, ధరలు పెరిగినట్లుగా విద్యుత్ చార్జీలు సైతం నిరంతరం పెరుగుతాయని, సామాజిక న్యాయానికి పాతరేస్తారని, వ్యవసాయ రంగం కుంటుపడుతుందని దేశ అభివృద్ధి ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.స్వాతంత్రం ప్రారంభంలో ఏ ఒక్క ప్రయివేటు కంపెనీ దేశంలో విద్యుత్ రంగంలో పెట్టుబడులకు ముందుకు రాలేదని కానీ నేడు ప్రజలు సృష్టించిన సంపదను ప్రైవేట్ శక్తులకు అప్పచెబుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు,ఆస్తుల పరిరక్షణ ద్వారా మాత్రమే అన్ని రకాల చార్జీలకు, ధరల పెరుగుదలకు,దోపిడీ,పీడనకు అడ్డుకట్ట వేయగలమని అన్నారు.నాడు వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల వల్లనే నేటి ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.నాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న ప్రైవేటికరణ విధానాలకు వ్యతిరేకంగా,ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై జరిగే ఐక్య పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు రంగన్న,గోపాల్ రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరం జ్యోతి,ఉప్పేర్ నరసింహ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి నాయకులు దానయ్య%గూ×గాఫీ% జిల్లా కార్యదర్శి ప్రవీణ్, యామప్ప,సీఐటీయు జిల్లా కార్యదర్శి వివి నరసింహ,ప్రవీణ్, తిమ్మప్ప, వెంకటేష్, కోళ్ల మధు,గట్టు తిమ్మప్ప, బాలకృష్ణ, తిరుపతన్న, మజ్జిగ ఆంజనేయులు, కోళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జనగామకి రెండవ స్థానం



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రములో 2వ స్థానం లో నిలవడం లో హౌసింగ్ ఎండీ గౌతమ్ నుండి జనగామ హౌసింగ్ అధికారులకు ప్రశంస పత్రం, ల్యాప్ టాప్



హౌసింగ్ ఎండీ నుండి వచ్చిన ప్రశాంస పత్రం, ల్యాప్ టాప్ కలెక్టర్ కు అందచేసిన హౌసింగ్ అధికారులు

### ప్రభుత్వం నుండి ప్రశాంస పత్రం
### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం
### నిజమవుతున్న పేదల కల
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, ఆగష్టు 28 (ప్రభాత ఉదయం): నిరుపేదలకు సొంత ఇళ్లను అందించే లక్ష్యంతో అమలు చేస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లాలో వేగవంతంగా జరిగేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.మొదటి విడత లో 71 శాతం, రెండవ విడత లో 86 శాతం గ్రౌండింగ్ పూర్తి అయినందున ఈ నెల లో రాష్ట్ర స్థాయి లో జనగామ జిల్లా రెండవ స్థానం దక్కిన నేపథ్యంలో ప్రభుత్వం నుండి వచ్చిన ప్రశాంస పత్రం, ల్యాప్ టాప్ ని గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో పీడీ హౌసింగ్ మాతృ నాయక్ కి అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి మన జిల్లా ను రాష్ట్ర స్థాయిలో మంచి స్థానం లో నిలబెట్టెందుకు ప్రజాప్రతినిధులు, మండల స్పెషల్ అధికారులు, హౌసింగ్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు,ఎంపీడీఓ లు,ఇంజనీరింగ్ ఎంపీవో, పంచాయతీ అధికారులు కృషి చేసారన్నారు. క్షేత్ర స్థాయి లో అధికారులు నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను ఎప్పటికప్పుడు సందర్శించి,లబ్ధిదారులతో నిరంతరం మాట్లాడుతూ, ఇసుక, మొరం తదితర సామాగ్రి నిర్ణిత ధరలకు అందేలా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. జిల్లా లో మొత్తం మొదటి విడత లో 716ఇల్లు మంజూరు కాగా 479 గ్రౌండింగ్ అయ్యాయని, రెండవ విడత లో 5282 ఇల్లు మంజూరు అవ్వగా,4341 గ్రౌండింగ్ దశ లో ఉన్నాయన్నారు.ఇందులో 2693 బెస్మెంట్ లెవల్ లో, గోడల దశలో 432, స్లాబ్ స్థాయి కి 187 దశ కి చేరుకున్నాయన్నారు. ఇందుకు గాను 34.98 కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతా లోకి ప్రభుత్వం జమ చేసిందన్నారు. మిగతా ఇళ్ళు కూడా త్వరగా పూర్తి అయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలనీ,ఇందుకు లబ్ధిదారులు కూడా సహకరించి, జిల్లా కి మంచి పేరు రావడానికి కృషి చేయాలన్నారు.

# గట్టు మండల అభివృద్ధికి కోటి రూపాయల నీతి అయోగ్ నిధులు: కలెక్టర్ సంతోష్



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28(ప్రభాత ఉదయం) గట్టు మండల అభివృద్ధికి నీతి ఆయోగ్ ద్వారా మంజూరైన కోటి రూపాయల నిధుల నుండి 70 లక్షలతో అధునాతన భవన నిర్మాణం పనులను చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు.గురువారం గట్టు మండల కేంద్రంలో నీతి ఆయోగ్ సంపూర్ణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గట్టు మండల అభివృద్ధికి విశేష కృషి చేసిన జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులకు స్థానిక శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు మెమెంటో, సర్టిఫికెట్లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ప్రధాని 2023 లో దేశంలో అత్యంత వెనుకబడిన 500 మండలాలను గుర్తించి, వాటి అభివృద్ధి కొరకు జిల్లాలోని గట్టు మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి 32 సూచికలతో వివిధ రంగాలలో అభివృద్ధి పనులు చేపడుతూ 100 వ స్థానం నుండి దేశంలోనే ఐదవ స్థానానికి గట్టు మండలం తీసుకురావడం జరిగిందని అన్నారు. మండల అభివృద్ధికి రాజకీయపరంగా, పరిపాలనాపరంగా అన్ని విధాల సహాయ సహకారాలతో మండలంలో వివిధ శాఖల అధికారుల విశేష కృషి ఫలితంగా మంచి అభివృద్ధిని సాధించడం జరిగిందని అన్నారు. దేశంలో ఐదవ స్థానం రాష్ట్రంలో రెండవ స్థానం సాధించినందుకు గాను రాష్ట్ర గవర్నర్ జిల్లా అధికారులకు ఘనంగా సన్మానించారని, ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో మంచి సేవలు అందించిన అధికారులను గుర్తించి సన్మానించుకోవాలనే ఉద్దేశంతో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సమిష్టి కృషితో గట్టు మండలంలో వైద్య, విద్య, వ్యవసాయ రంగాలతో పాటు సామాజిక అభివృద్ధి, మౌలిక సదుపాయాలను రాబోవు రోజులలో అధికారులు విశేష కృషి చేసే దేశంలో మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలన్నారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. వైద్య, విద్యా రంగాలతో పాటు అంగన్వాడి కేంద్రాలలో అవసరమైన మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయంతో పాటు అవసరమైన అంగన్వాడి భవనాలను ఏర్పాటు చేసుకుంటే రాబోవు సమయంలో ఆస్పిరేషన్ బ్లాక్ క్రింద జిల్లా దేశంలోని మొదటి స్థానం చేరుకుంటుందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి బేసిక్ విద్యను అందిస్తే అది వారి భవిష్యత్తులో ఉపయోగపడుతుందన్నారు. మండలంలో బాల్యవివాహాలను నిర్మూలించినప్పటికీని, ఆడపిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు రుణాలను, రివాల్వింగ్ ఫండ్ సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలన్నారు. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో గట్టు వెనుకబడిన మండలం కాకుండా అభివృద్ధి చెందిన మండలంగా మారుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు. గ్రామాల అభివృద్ధికి గ్రామ కార్యదర్శులు పాత్ర ఎంతో కీలకమని, మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషిచేసి మండలాన్ని దేశంలో ఆదర్శంగా నిలపాలన్నారు. గట్టు మండల అభివృద్ధికి అధికారిక సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా నీతి ఆయోగ్ ద్వారా మంజూరైన కోటి రూపాయలలో 70 లక్షలతో అధునాతన సాంకేతికత గల భవనాన్ని నిర్మించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, సంపూర్ణత అభియాన్ లో గట్టు మండల అభివృద్ధికి గాను దేశంలో 5వ స్థానం సాధించడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని ఈ విజయం గట్టు కుటుంబం సాధించిన ఘనత అని ఆయన అభివర్ణించారు. గట్టు మండలం వెనుకబడిన ప్రాంతం కాబట్టి ఆనవాయితీగా ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ఇక్కడి నుండే ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. మీరు చేసిన సేవలను దేశం గుర్తించి ఐదవ స్థానం కల్పించిందని, రాబోవు రోజులలో గట్టు మండలం రూపురేఖలు మార్చే విధంగా అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు సాగుదాం అన్నారు. మండలంలో విద్య వైద్య వ్యవసాయ రంగాలతో పాటు ఇతర ప్రాధాన్యత రంగాలలో విశేష కృషి ఫలితంగా దేశ స్థాయిలో గుర్తింపుతో పాటు మండల అభివృద్ధికి కోటి రూపాయలు ప్రోత్సాహం పొందడం హర్షించదగ్గ విషయమన్నారు. మండలంలో పనిచేస్తున్న అధికారుల సమిష్టి కృషి ఫలితంగా రాబోయే రోజులలో గట్టు మండలాన్ని దేశంలో మొదటి స్థానం దక్కించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ ఆస్పిరేషన్ బ్లాక్ గట్టు మండలంలో ఉత్తమ సేవలందించిన జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులకు ఎన్జీవోలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎంపీడీవో చెన్నయ్య, తహసిల్దార్ విజయ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, హెడ్మాస్టర్లు, ఏఎన్ఎం లు, అంగన్వాడీలు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనసు మార్చాలని దున్నపోతుకు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



కొత్తకోట, ఆగస్టు 28(ప్రభాత ఉదయం) దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మనసు మారాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కొత్తకోట పట్టణంలో తరచూ 2022 - 2023 సంవత్సరాలలో మంజూరి అయిన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ హంగామాలు సృష్టిస్తున్నారని బిజెపి నాయకులు గుర్తు చేశారు. జిఎంఆర్ ఎమ్మెల్యేగా ఎన్నికై 20 నెలలు కావస్తున్న ఇప్పటివరకు వారి అభివృద్ధి నిధుల నుండి గాని, రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి కానీ ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదనని బిజెపి ఆధ్వర్యంలో అనేక ఆందోళన చేసినా వారు, కొత్త పనులు తేవడం కొరకు సుముఖంగా లేరు. అందుకే వారి మనసు మార్చాలని దున్నపోతుకు వినతిపత్రం వినతి పత్రం అందజేయడం జరిగిందని బిజెపి కొత్తకోట పట్టణ అధ్యక్షులు వనపర్తి శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము భరత్ భూషణ్, పార్టీ నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ రెడ్డి ,అమరేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,తిరుపతయ్య సాగర్,పీజీ మహేష్,నందిమల్ల రాజు,ఫోటోగ్రాఫర్ రమేష్,రవీందర్ రెడ్డి, మహేష్ చారి, బీచుపల్లినాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్ ఆఫ్ లెర్నింగ్‌పై ప్రత్యేక ఉపన్యాసం

గద్వాల్, ఆగస్టు 28(ప్రభాత ఉదయం) గురువారం గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో సమగ్ర అభివృద్ధి కోసం "ఆర్ట్ ఆఫ్ లెర్నింగ్" అంశంపై విద్యార్థినులకు ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అమ్మ నాన్న గురువు మైండ్ ఎడ్యుకేషన్, డోన్, నంద్యాల ప్రొఫెషర్ వై. మాధవస్వామి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాధవస్వామి మాట్లాడుతూ %-% విద్యార్థులు తమ చదువులో ఏకాగ్రతను పెంపొందించుకోవడం ఎలా? లక్ష్యాల్ని ఎలా ఏర్పరచుకోవాలి? అనే దానిపై అనుభవాలను పంచుకున్నారు. మంచి ఫలితాలు సాధించాలంటే నిశ్చయంతో పాటు సరైన పద్ధతిలో చదవటం, దృష్టిని నిలిపే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరం అని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.మీనాక్షి మాట్లాడుతూ... విద్యార్థులలో అధ్యయన పట్ల ఆసక్తిని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నారు. లెర్నింగ్ అంటే కేవలం పుస్తక విజ్ఞానం మాత్రమే కాదు, జీవిత నైపుణ్యాలను కూడా ఆవిష్కరించుకునే ప్రక్రియగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీ సైన్స్, ఇంగ్లీష్ మరియు ఐక్యూఏసి సిబ్బంది సిజి లక్ష్మీ ప్రసాద్, పి. సురేష్ బాబు, ఎం.దేవుజా ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## పశువుల చోరి కేసును ఛేదించిన కేటిదొడ్డి పోలీసులు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 28(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండలం ఉమిత్యాల లో జూన్ నెలలో జమ్మన్న అనే రైతుకు చెందిన పశువులు గుర్తు తెలియని దొంగలు చోరికి పాల్పడిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన్నట్లు కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ బి.శ్రీనివాసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.జూన్ 23న ఉమిత్యాలలో జమన్న అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు, ఒక ఆవు పశువులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు గద్వాల సీఐ టంగుటూరి శ్రీను పర్యవేక్షణలో ఎస్ఐ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందంగా ఏర్పడి, సాంకేతిక నైపుణ్యంతో, సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించారు. కర్ణాటక రాష్ట్రం సింధనూరు కు చెందిన గురాన్, బళ్లారి జిల్లాలోని కొళ్లగల్ కు చెందిన సలీం ఇద్దరు కలిసి ఓ ముఠాగా ఏర్పడారు. బెంగుళూరులో పశువుల మాంసానికి బాగా డిమాండ్ ఉండడంతో ముఠా సభ్యులు రాత్రి వేళలో బొలేరో వాహనంలో కేటిదొడ్డి మండలంతో పాటు వివిధ ప్రాంతాలలో పశువుల దొంగతనానికి పాల్పడుతున్నారని తెలిపారు. ఇలా అపహరించిన పశువులను బెంగుళూరు సమీపంలో చింతామణ్ వద్ద నివసిస్తున్న సోహైల్ అనే వ్యక్తి కి విక్రయించే డబ్బులు సంపాదించుకునే వారని, గద్వాల రూరల్, ధరూర్, తదితర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ముఠా సభ్యులు పశువులను దొంగిలించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగ వారి నుంచి రూ.4,30,000, ఒక బొలేరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో పశువుల అపహరణ మొత్తం 7 కేసులు నమోదు కాగ అందులో కేటిదొడ్డి మండలంలో ఉమిత్యాలలో రెండు ఎద్దులు ఒక ఆవు, గద్వాలలో రెండు ఎద్దులు, పరుమాలలో రెండు ఎద్దులు, శెట్టి ఆత్మకూరులో రెండు ఎద్దులు,జాంపల్లిలో రెండు ఎద్దులు, ఒక గేదే, పెద్దపాడు గ్రామంలో రెండు ఎద్దులు అపహరించినట్లు గుర్తించడం జరిగిందని, నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ బి.శ్రీనివాసులు తెలిపారు.



బోల్తా పడిన లారిని పరిశీలిస్తున్న యసారపు కర్ణాకర్

## గానుగపహాడ్ బ్రిడ్జ్ తాత్కాలిక వంతెనపై లారీ బోల్తా

**ఎన్నో రోడ్డు ప్రమాదాలు.. అయినా స్పందించని ప్రభుత్వం:గానుగుపహాడ్ - చీటకోడూర్ బ్రిడ్జిల సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్**

జనగామ, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం) : మహారాష్ట్ర నుండి విజయవాడకు ఇనుము ముడి సరుకుతో వెళుతున్న లారీ జనగామ - హుస్నాబాద్ రహదారి పై గానుగుపహాడ్ వంతెన వద్ద తాత్కాలికంగా పోసిన రోడ్డు భారీ వర్షాల కు కృంగిపోయిన ఈ వంతెన పైన గురువారం లారీ బోల్తా పడింది. ప్రమాదం కు గురి అయిన లారీ నీ పరిశీలించిన గానుగపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యసారపు కర్ణాకర్ మాట్లాడుతూ ... ఆర్టీసీ బస్ లేదా స్కూల్ బస్ పడిపోతే ఎంత దారుణం జరిగేదో ప్రమాదం లో ఎంతో మంది గాయపడి మరణించే వారో ఆలోచించలన్నారు. గత నెల లో ఇదే వంతెన తాత్కాలిక రోడ్డు లో కార్ పడిపోయింది. ఇంతకముందు లారీ,ఆటో లు కూడా ప్రమాదం బారిన పడ్డాయన్నారు. గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి ఆధ్వర్యం లో జనగామ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గత 25 రోజులకు పైగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జనగామ కలెక్టర్ మీరు వెంటనే రాజీనామా చేయండి లేదంటే కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టి పనులను యుద్ధ ప్రతిపాదికన ప్రారంభం అయ్యే లాగా చూడండి అని ఈ సందర్బంగా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. జనగామ కలెక్టర్ కు బతుకమ్మ కుంట అభివృద్ధి మీద ఉన్న శ్రద్ధ జనగామ జిల్లా లోనీ బ్రిడ్జి ల మీద, పూర్తి అయిన పటేల్ గూడెం కుందారం, మేకల గట్టు మచ్చుపహాడ్ బ్రిడ్జి లు ప్రారంభం చేయడంలో శ్రద్ధ లేదని దుయ్యబట్టారు. జనగామ ఎంఎల్ఏ, భువనగిరి ఎంపీ, జిల్లా ఇన్చార్జి మంత్రి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇలాగే ఎన్ని రోజులు చూస్తూ మోనంగా ఉంటారో? ప్రజలు తిరగబడి మీ ఇండ్ల ముందర ధర్నాలు చేయక ముందే పనులు ప్రారంభం చేసి పూర్తి చేయండని కర్ణాకర్ ఈసందర్బంగా హెచ్చరించారు.

## ఇటీవల కురుస్తున్న వర్షాలకు అపార్ట్మెంట్లలో నీటి ప్రవాహాన్ని

# నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలి

**కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**



కూకట్‌పల్లి, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ కాలనీ పద్మావతి ప్లాజా, కేవస్ బేకరి రోడ్ లో భారీ వర్షాలకు అపార్ట్మెంట్ సెల్లార్ మునుగుతున్నదని కాలనీ వారి విజ్ఞప్తి మేరకు అధికారులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీ వాసులకు ఏచిన్న సమస్య తలెత్తినా చర్చించి, వెంటనే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య నా దృష్టికి వచ్చినా తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలు గా తీర్చిదిద్దడమే ప్రథమ లక్ష్యమని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, ఎస్ఒర్పీ సత్యనారాయణ, వాటర్ వర్క్ సూపర్వైజర్ నరేంద్ర, హైడ్రా సూపర్వైజర్ పృథ్వీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి



కూకట్‌పల్లి, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథుడు సింహాసనం పై కూర్చున్న మహాగణపతి కి పూజలు భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసిమెలిసి మొదటి రోజు మహాగణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అధ్యక్షులు పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు చెంగల్ రెడ్డి, జి ప్రసాద్ శ్రీనివాసరావు, శ్రీధర్ రావు, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ రెడ్డి, యూత్ కమిటీ సభ్యులు, సాయి భార్గవ్, అశ్విత్, రిత్విక్, కిషోర్, రోహిత్, నందు, కళ్యాణ్, క్రాంతి, అనిల్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భారీ గణనాథునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతిరోజు సాయంత్రం ఏడున్నర గంటల నుండి పూజలు ప్రారంభం అవుతాయి కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా వెల్ఫేర్ కమిటీ యూత్ కమిటీ సభ్యులు కోరారు.



## అర్హులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన బండి రమేష్

కూకట్‌పల్లి, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కి చెందిన రాసమల్ల అనసూయ (69) భార్య రాసమల్ల కొమ్మలు, అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స చేరారు. వారికి (స్టంట్, ఐ వి ఎల్ బెలూన్) సర్జరీ చేయాలని సూచించడం తో వారి కుమారుడు రాజేందర్ కూకట్ పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో సంప్రదించగా బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహానిది కి దరఖాస్తు చేయించారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి ఎల్ ఓసి ద్వారా రూ.4లక్షల రూపాయలు మంజూరు అయినాయి. ఆ మంజూరి పత్రాన్ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వర రావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్, సాధు ప్రతాప్ రెడ్డి, గంధం రాజు, ఆకారం అనిల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుమారుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.



## రామకృష్ణాపురంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

కొత్తకోట, ఆగస్టు 28(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో వినాయక చవితి వేడుకలనుగ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీ బురుజు దగ్గర గణనాథుడుని నెలకొల్పి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పూజారి ఆర్ పరమేష్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడి పూజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ వేడుకల్లో గ్రామ మాజీ సర్పంచ్ లతా శివరాములు, ఏం రవికుమార్, నాగరాజు, నారాయణ చారి, విష్ణు, నరసింహ, రమేష్, శివశంకర్, శివ, భరత్, గోవర్ధన్, మహిళలు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు, దాడువాయిలకు, స్వీపర్‌లకు బట్టల పంపిణీ

**రైతులు బాగుంటే దేశం లో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారు**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**


జనగామ వ్యవసాయ మార్కెట్‌లో హమాలీలకు, మార్కెట్ సిబ్బందికి బట్టలు పంపిణీ చేస్తున్నా చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్

జనగామ, ఆగష్టు 28 (ప్రభాత ఉదయం): జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అధ్యక్షతన మార్కెట్ యార్డు లో పనిచేస్తున్న హామీలి కార్మికులకు , దాడువాయి లకు , స్వీపర్ లకు కలిపి మొత్తం 326 మందికి బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ పక్షాన నిరంతరం మార్కెట్ అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేయాలని కోరారు. అదేవిధంగా జనగామ మార్కెట్ లో పని చేసే ప్రతి హామీలి కార్మికులకు, దాడువాయి లకు, స్వీపర్ లకు ప్రభుత్వం తరుపున,వ్యాపారుల తరుపున అన్ని విధాల సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సిఎచ్ రాజారెడ్డి,రైతు సంఘం రాష్ట్ర నాయకులు మోకు కనుకరెడ్డి, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, సూపర్వైజర్ శ్రీనివాస్,ఏఎంసీ డైరెక్టర్లు బానోతు బన్సి నాయక్, బోట్ల నర్సింగరావు, నీలం మోహన్, ఆడతి అసోసియేషన్ అధ్యక్షులు మాశెట్టి వెంకన్న, దాడివాయి సంఘం నాయకులు మధు,రాజు, హమాలీ సంఘం అధ్యక్షులు గుండెల్లి రాజు, రైతు సంఘం నాయకులు బీరయ్య, హామాలి నాయకులు బుడిగే వీరస్వామి, ముమెళ్ళ ఐలయ్య, రాజబోయిన యాకయ్య, ఇంగోల మల్లేష్, మెరుగు ఆంజనేయులు, ఏఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

జనగామ, ఆగష్టు 28 ( ప్రభాత ఉదయం) జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ లక్ష్మీ గణపతి అన్న ప్రసాద వితరణ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద లక్ష్మీ గణపతి ఆలయం వద్ద 551 మట్టి వినాయక విగ్రహాలు భక్తులకు ఉచితంగా పంపిణి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉచిత మట్టి వినాయక విగ్రహాలు ఇస్తున్నామన్నారు. ఈ సంవత్సరానికి ఒక ప్రత్యేకత ఉందని అదేమిటంటే మనము నవరాత్రులు దేవుని పూజించాక ఆ విగ్రహాన్ని మన పూల తోటలో గాని మన పేరెట్ల గానీ నిమర్జనం చేసినట్లయితే అందులో నుండి ఒక చెట్టు వస్తుందని పూల మొక్క గాని పుష్పము గాని కూరగాయల మొక్కలు గాని రావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్టా ఆధితులుగా ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా గౌరవ సలహాదారులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ. నరసింహులు కోశాధికారి బెజగం బిక్షపతి, మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధంశెట్టి వరూధిని, ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనూజ, రీజన్ చైర్మన్ పడకంటి రవీందర్,శర్విరాల ఉపేందర్, మాశెట్టి రవీందర్, గాదె శ్రీనివాసు, కాపర్తి శ్రీనివాసు, కొత్తపెల్లి సభ్యులు, కార్యదర్శి గంగిశెట్టి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు


జిల్లా అగ్నిమాపక సిబ్బందికి ఎస్డిఆర్ఎఫ్ రెస్క్యూ బోట్‌ను, ఇసుజ్ వాహనంను అందచేస్తున్న, కలెక్టర్, ఎమ్మెల్యే కడియం

## జిల్లాకి ఎస్డిఆర్ఎఫ్ రెస్క్యూ బోట్, ఇసుజ్‌ల కేటాయింపు

**అగ్ని మాపక శాఖ కేంద్రానికి అప్పగించిన,**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి**

జనగామ, ఆగష్టు 28 (ప్రభాత ఉదయం): రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కి కేటాయించిన ఎస్డిఆర్ఎఫ్ రెస్క్యూ బోట్ ను, ఇసుజ్ వాహనాన్ని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అగ్నిమాపక శాఖ కి జిల్లా కలెక్టర్, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తో కలసి అందించారు. ఈ సందర్భంగా ఫైర్ అధికారులు బోటు వినియోగాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శింపజేసి చూపారు. భారీ వర్షాలకు వరద నీటిలో చిక్కుకున్న ప్రజలను, ప్రమాదవశాత్తు చెరువు ల్లో జరిగే ప్రమాదాల లో ప్రజలను కాపాడేందుకు ఈ బోటు లను వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షా లోమ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి రేమండ్ బాబు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి సాయికుమార్, లీడింగ్ ఫైర్ మాన్ ఈ. ప్రభాకర్, డ్రైవర్స్ ఎస్ కే. రఫీ, జె.కోటేశ్వరబాబు, ఫైర్ మెన్స్ బి.కరుణాకర్, ఎం.కనకమల్లేశం, ఎల్.ఐలయ్య, బి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశాలు విజయవంతం చేయాలి

శేరిలింగంపల్లి : ఆగస్టు 27 (ప్రభాత ఉదయం) నేటి నుండి రెండు రోజుల పాటు జరగనున్న యంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సమావేశాలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వనం సుధకర్ కోరారు. ఆగస్టు 29,30 తేదీలలో రెండు రోజుల పాటు మియాపూర్ ముజాఫర్ అహ్మద్ నగర్(ఎం.ఏ నగర్) లో యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సమావేశాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరై ప్రస్తుతం రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న పరిణామాల తో పాటు రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికలు,రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఎన్నికల వాగ్దానాల అమలుపై ఈ చర్చించి భవిష్యత్తు కార్యక్రమ రూపకల్పన చేయడం జరుగుతుందని తెలియజేశారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవ కొనసాగింపుగా తగిన కార్యక్రమాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు. రెండు రోజులపాటు జరుగునున్న ఈ సమావేశాలకి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్ని జయప్రదం చేసి సహకరించాలని తెలియజేశారు.

## హిమాచల్‌లో జల ప్రళయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28 (ప్రభాత ఉదయం)**

హిమాచల్ ప్రదేశ్‌లో కుండపోత వర్షాలు బీభత్సం సృష్టించడంతో జనజీవనం స్తంభించింది. భారీగా కొండచరియలు విరిగిపడటంతో చండీగఢ్-కులు జాతీయ రహదారిపై సుమారు 50 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీని ఫలితంగా ఢిల్లీకి వెళ్లాల్సిన కోట్ల రూపాయల విలువైన పండ్లు, కూరగాయలతో ఉన్న వందలాది ట్రక్కులు మార్గమధ్యంలోనే చిక్కుకుపోయాయి. లారీల్లోని యాపిల్స్, టమోటాలు వంటి సరుకులు కుళ్లిపోతున్నాయని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో ట్రక్కులో సుమారు రూ.4 లక్షల నుంచి రూ.4.5 లక్షల విలువైన సరుకు ఉందని, మొత్తం మీద రూ.50 కోట్లకు పైగా విలువైన యాపిల్స్ రవాణాలో నిలిచిపోయాయని అంచనా.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608